


ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 196 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 2 ✦ https:www.prajarepublic.com ✦ వెల - 1/- | గురువారం 20 ఫిబ్రవరి 2025

RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# పరువు నష్టం కేసు.. భాజపా ఎంపీ బాన్సురీ స్వరాజ్‌కు ఊరట

**క్రిమినల్ పరువు నష్టం కేసులో ఢిల్లీ భాజపా ఎంపీ బాన్సురీ స్వరాజ్‌కు ఉపశమనం లభించింది.**

**ఢిల్లీ, ఫిబ్రవరి 20, (రిపబ్లిక్ న్యూస్):** క్రిమినల్ పరువు నష్టం కేసులో ఢిల్లీ భాజపా ఎంపీ బాన్సురీ స్వరాజ్‌కు ఉపశమనం లభించింది. ఆప్ సీనియర్ నేత, మాజీ మంత్రి సత్యేందర్ జైన్ ఆమెపై దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు గురువారం కొట్టివేసింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొనేందుకు నిరాకరించిన అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నేహా మిత్తల్ పిటిషన్‌ను కొట్టివేశారు.



ఓ టీవీ ఇంటర్వ్యూలో బాన్సురీ స్వరాజ్ తన పరువుకు నష్టం కలిగించేలా మాట్లాడారని, ఆ ఇంటర్వ్యూను లక్షలాది మంది చూశారని జైన్ ఫిర్యాదు చేశారు. తన ఇంటి నుంచి రూ.3 కోట్లు నగదు, 1.8 కిలోల బంగారం, 133 బంగారు నాణేలు అధికారులు రికవరీ చేసుకున్నట్లుగా బాన్సురీ స్వరాజ్ తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించడం ద్వారా రాజకీయంగా ప్రయోజనం పొందాలనే ఉద్దేశంతో తనను అవినీతిపరుడు, మోసగాడు అని ఆరోపించారని పిటిషన్లో పేర్కొన్నారు. తాజాగా ఈ పిటిషన్ ను పరిశీలించిన ఢిల్లీ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్.. పరువు నష్టం ఫిర్యాదును కొట్టివేశారు.

# రాజలింగమూర్తి హత్యపై తెలంగాణ సీఎంవో ఆరా

**మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి భారాస ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి (47) హత్యపై తెలంగాణ సీఎం కార్యాలయం (సీఎంవో) ఆరా తీసింది.**

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, (రిపబ్లిక్ న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి భారాస ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి (47) హత్యపై తెలంగాణ సీఎం కార్యాలయం (సీఎంవో) ఆరా తీసింది. ఈ హత్యకు గల కారణాలపై నిఘా వర్గాల నుంచి సమాచారం కోరింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంవో అధికారులు వివరాలు సేకరించారు.



రాజలింగమూర్తి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం తన స్వగ్రామం జంగేడు శివారు పక్కీరుగడ్డలో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి రాజలింగమూర్తి వెళ్లారు. ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తుండగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం ఎదురుగా నలుగురు నుంచి ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు మంకీ క్యాపులు ధరించి ఆయన్ను చుట్టుముట్టారు. ఒక్కసారిగా కత్తులు, గొడ్డళ్లతో నరికారు. స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# నిబద్ధతతో నా మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నా: పవన్ కల్యాణ్

ఏపీలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.



**అమరావతి, ఫిబ్రవరి 20, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో కొన్ని సమావేశాలకు హాజరుకాలేకపోయానని.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ఏపీని జగన్ అప్పుల కుప్పగా మార్చారని.. అందువల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వెల్లడించారు. అయినా ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని.. నిబద్ధతతో తన మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# వంగ మహేందర్ రెడ్డి గోడ గడియారాలకు ఓట్లు రాలవు

## ఆయన టీచర్ జాబ్ వద్దనుకోని రియల్టర్ అయిండు

**ఉపాధ్యాయ వృత్తే వద్దనుకున్న ఆయన.. టీచర్ల ఓట్లు ఎలా అడుగతడు?**

- రియలెస్టేట్ బ్రోకర్ ప్రలోభాలకు టీచర్లు తలొగ్గుతారా?
- పీఆర్టీయూ నాయకత్వం అవినీతిలో కూరుకుపోయింది
- వంగ మహేందర్ రెడ్డిపై సంచలన కామెంట్స్ చేసిన రఘోత్తం రెడ్డి

కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి పంచే గోడ గడియారాలకు టీచర్ల ఓట్లు రాలవని, ఉపాధ్యాయుల విలువలను తగ్గిస్తున్న ఆయనకు ఎవరూ ఓటు వేసే ప్రసక్తి లేదని తాజా మాజీ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. పీఆర్టీయూ నాయకత్వం మొత్తం అవినీతిలో కూరుకుపోయిందని, ఆ సంఘ నాయకులను టీచర్లు ఎవరూ నమ్మడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు తాజాగా ఆయన ఓ యూట్యూబ్ చానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ వైరల్ గా మారింది. ఇంటర్వ్యూలోని ప్రధాన అంశాలు.. ఆయన మాటల్లోనే..

## తాజా మాజీ ఎమ్మెల్సీ ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూ

"పీఆర్టీయూలో అక్రమ మార్గంలో సంఘ అధ్యక్షుడిగా అయిన ఓ వ్యక్తి వల్ల పీఆర్టీయూ వరుస ఓటములపాలవుతున్నది. ఆ అధ్యక్షుడి తీరు వల్ల ఆరు సంవత్సరాల క్రితం వరంగల్ స్థానం టీచర్స్ ఎమ్మెల్సీలో మేము ఓడిపోవాల్సి వచ్చింది. అంతేకాదు రెండేండ్ల కింద మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థి ఓడిపోవడానికి కారణం కూడా అతనే. వాళ్లు ఓడిపోయినప్పుడు మాకు అర్థం కాలేదు.. కానీ ఇప్పుడు ఒక్కొక్క విషయాలు బయటపడుతున్నాయి. మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. సంఘానికి సంబంధించిన స్థలాన్ని రూ.10 కోట్లకు అమ్ముకున్నాడని, కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చేందుకు రూ.15 కోట్లు తీసుకున్నడని, పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోస్టు ఖాళీ అయినప్పుడు నియమించేందుకు రూ.50 లక్షలు తీసుకున్నాడని ఇలా అనేక అక్రమాలకు పాల్పడ్డట్టుగా ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన కూడా ఇప్పుడు నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ బరిలో ఉన్నారు.'

"నల్గొండ ఖమ్మం వరంగల్ స్థానం నుంచి టీచర్స్ ఎన్నికల బరిలో ఉన్న పీఆర్టీయూ అధ్యక్షుడు కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి దగ్గర రూ.15 కోట్లు తీసుకొని ఆయనకు పీఆర్టీయూ మ్యాండేట్ ఇచ్చాడు. ఆ వచ్చిన డబ్బులతో ఆయన నల్గొండ స్థానం నుంచి పోటీ చేస్తున్నాడు."

"నేను పీఆర్టీయూ భవనానికి రెండెకరాల స్థలం ఇస్తా.. పెద్ద బిల్డింగ్ కడతానని వంగ మహేందర్ రెడ్డి ప్రచారం చేస్తున్నాడు. నేను సిద్దిపేట జిల్లా పీర్టీయూ మిత్రులను అడుగుతున్నది ఒక్కటే.. ఆ స్థలమేదో ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందే రిజిస్ట్రేషన్ చేయాలని ఆయనను అడగండి. బిల్డింగ్ తర్వాత కట్టుకోవచ్చు."

"టీచర్ ను తక్కువ చేసి.. రియలేస్టేట్ వ్యాపారం చేసి డబ్బు సంపాదించిన వంగ మహేందర్ రెడ్డి సిగ్గుపడాలి. ఉపాధ్యాయుడు అంటే తెల్వది. సమస్య అంటే తెల్వది.. సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియదు. ఉపాధ్యాయ వృత్తిలో సరిగా విధులు నిర్వర్తించడం లేదనే ఫిర్యాదు వచ్చినప్పుడు వంగ మహేందర్ రెడ్డి టీచర్ జాబ్ కు రాజీనామా చేశారు. ఆయన సమస్యను ఆయన పరిష్కరించుకోలేని వంగ మహేందర్ రెడ్డి.. "నేను ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా" అని పెద్ద పెద్ద మాటలు చెప్తుంటే.. బాధనిపిస్తున్నది. "

"వంగ మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెల్వడం కోసం బడి బడి తిరిగి200 రూపాయల గోడ గడియారం మా సార్లకు ఇస్తున్నడు. అబిడ్స్ రమేశ్ కంపెనీలో 6 వేల గడియారాలు కొన్నాడట. మా టీచర్లను ఆయన ఎట్లా ఊహిస్తున్నడో అర్థం కావడం లేదు. కానీ మా టీచర్లు సమాజ భవిష్యత్ దశ దిశను నిర్ణయించేటోళ్లు. ఇలాంటి రియల్టర్లను నమ్మరు."

"రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ మండలిలో ఉపాధ్యాయులకు అవకాశం కల్పిస్తే.. వంగ మహేందర్ రెడ్డి లాంటి రియల్టర్లు ఉపాధ్యాయ వ్యవస్థలోకి వచ్చి టీచర్ల విలువ తగ్గిస్తున్నారు. సంఘం కోసం, టీచర్ల సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తులను కాదని, కోట్లు పెట్టి టికెట్ కొనుక్కొని ఎన్నికల్లో నిలబడితే.. టీచర్ల విలువ పెరుగుతదా? తగ్గుతదా?"



"వంగ మహేందర్ రెడ్డి తాను వీఎమ్మార్ ఫౌండేషన్ ద్వారా వెయ్యి స్కూళ్లకు సాయం చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఇందులో వాస్తవం ఏమిటంటే.. పీఆర్టీయూ నుంచి వంగ మహేందర్ రెడ్డికి టికెట్ రాకముందే.. బడి బడి తిరిగి 210 రూపాయలకొక గోడ గడియారం పంచిండు. ఆయన గోడ గడియారం షాపులో ఉన్నప్పుడే నాకు సమాచారం వచ్చింది. టికెట్ రాకముందు 500 గడియారాలు కొన్నాడు. టికెట్ వచ్చాక 6 వేల గడియారాలు తీసుకున్నడు. ఇలా గోడ గడియారాలు పంచితే టీచర్ల ఓట్లు పడ్తాయా?"

"వంగ మహేందర్ రెడ్డికి నిజంగా ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం ఉండి ఉంటే.. పేద పిల్లలకు విద్యనందించాలనే గొప్ప ఆశయం ఉండి ఉంటే ఆయన ఉపాధ్యాయ వృత్తిని కాదనుకొని డబ్బుల కోసం రియలెస్టేట్ లోకి పోయేవాడు కాదు. ఉపాధ్యాయ వృత్తిపై, టీచర్ల సమస్యలపై అప్పుడు లేని ప్రేమ ఇప్పుడు ఎలా వస్తుంది? రియలెస్ట్ లో డబ్బులు సంపాదించాలని, వీఎంఆర్, బీఎంఆర్ కాలేజీలను బాగు చేసుకోవాలని టీచర్ వృత్తికి రాజీనామా చేశాడే కానీ.. ఆయనకు ఉపాధ్యాయ వృత్తి అంటే తెల్వదు. పేద విద్యార్థుల కన్ సర్న్ తెల్వది. వాళ్ల కష్ట సుఖాల్లో పాలుపంచుకున్న పాపాన పోయిన వ్యక్తి కాదు."

"ఓటుకు రూ. 5 వేలు ఇస్తా, రూ.10 వేలు ఇస్తానని వంగ మహేందర్ రెడ్డి చెప్పుకుంటున్నడు. ఎన్నికల అఫిడవిట్ లో 1.19 కోట్ల మాత్రమే తన ఆదాయం అని ఎలా చెప్తాడు? ఆయన ఎవరిని మోసం చేస్తున్నడు? 30 వేల మందికి ఆయన రూ.10 వేల చొప్పున ఎలా ఇవ్వగలడు? ఆ డబ్బు ఎక్కడిది? ఉపాధ్యాయులంతా ఆలోచించి సరైన వ్యక్తి ఓటు వేస్తారు'


**అల్లం సాయి కిరణ్**
ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20( రిపబ్లిక్ న్యూస్)

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్



# ఒంటరితనం భయంకరంగా ఉంటుంది :సమంత లేటెస్ట్ పోస్ట్ వైరల్



సమంత తన ఇన్స్టాలో తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్ గా మారింది. మూడు రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉన్నట్లు తెలిపారు.

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే సమంత తనకు సంబంధించిన విశేషాలను అభిమానులతో పంచుకుంటుంటారు. విహార-యాత్రల గురించి షేర్ చేస్తుంటారు. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ గా మారింది. ప్రస-్తుతం ఉన్న సోషల్ మీడియా యుగంలో మూడు రోజులు ఫోన్కు దూరంగా ఉన్నట్లు తెలిపారు. ఆ అనుభవాన్ని తన ఇన్స్టాలో షేర్ చేశారు. "మూడు రోజులు మౌనంగా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విష-యాల్లో ఒకటి. భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ అభిమానులకు సూచనలిచ్చారు. తన జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికొస్తే.. తెరపై మహిళా ప్రాధాన్య కథలతో ప్రేక్షకులను మెప్పిస్తున్న సమంత.. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. ఆమె, వరుణ్ ధావన్ కీలకపాత్రల్లో నటించిన 'సిటడెల్ హనీ బన్నీ' వెబ్సిరీసు తాజాగా ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్సిరీస్ అవార్డు గెలుచుకుంది. ప్రస్తుతం 'రక్త బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు. ది బ్లడీ కింగ్డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే దీని షూటింగ్లో జాయిన్ అయినట్లు సమంత తెలిపారు. 'మళ్లీ యాక్షన్ మోడ్లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

## 'ఛావా'కు పన్ను మినహాయింపు.. ఎక్కడంటే!

కొన్ని రాష్ట్రాలు 'ఛావా' సినిమాకు పన్ను మినహాయింపు ఇచ్చాయి. ఈమేరకు ఎక్స్ వేదికగా ప్రకటన విడుదల చేశాయి..



శంభాజీ మహారాజ్ జీవిత కథ 'ఛావా'కు దేశవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ లభిస్తుంది. ఆ పోరాట యోధుడి కథను ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చూపించారు దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్. మరాఠా సామ్రాజ్యాన్ని పరిపాలించిన రెండో పాలకుడి పాత్రలో విక్కీ కౌశల్ తన నటనకు ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సినిమా దేశవ్యాప్తంగా అందరికీ మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో పలు రాష్ట్రాల ప్రభుత్వాలు దీనికి పన్ను మినహాయింపునిచ్చాయి. 'ఛావా'కు మధ్యప్రదేశ్ ప్రభుత్వం తాజాగా పన్ను మినహాయింపును ప్రకటించింది. నిన్న ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఈ ప్రకటన చేసింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకు ఆదరణ దక్కాలని పేర్కొన్నారు. అలాగే గోవాలోనూ ఈ సినిమాకు పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు ఆ ప్రభుత్వం ప్రకటించింది. ఇక మహారాష్ట్రలోనూ ఈ సినిమాకు పన్ను మినహాయింపు కలిగించాలని వస్తున్న విజ్ఞప్తుల గురించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సానుకూలంగా స్పందించారు. "ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితంపై గొప్ప సినిమా తీసినందుకు నేను సంతోషంగా ఉన్నాను. ఇంకా ఈ సినిమాను చూడలేదు. చరిత్రను ఎక్కడా వక్రీకరించకుండా దీన్ని తెరకెక్కించారు. ఈ సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తాం" అని తెలిపారు. ఈ విషయంపై ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ (ఎఫ్ డబ్ల్యూఐసీఈ) దేవేంద్ర ఫడణవీస్ కి ఇప్పటికే లేఖ రాసిన విషయం తెలిసిందే. "ఈ ధీరుడి కథ ఆయన వారసత్వం, ధైర్యం రానున్న తరాలకు తెలియాలి. ఈ చిత్రం ఎక్కువమంది ప్రేక్షకులకు చేరుకోవాలి. ఈ ప్రభుత్వం 'ధర్మో రక్షతి రక్షితః'ను బలంగా విశ్వసిస్తుందని మేం అనుకుంటున్నాం. ఈ చిత్రం ఇదే భావాన్ని చూపుతోంది. దీనికి ఆదరణ పెరగాలి ఈ చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేస-్తున్నాం" అని లేఖలో పేర్కొంది.

## రిపబ్లిక్ సినిమా

# బన్నీ మరో ఘనత.. ప్రముఖ హాలీవుడ్ మ్యాగజైన్ కవర్ పై అల్లు అర్జున్

ప్రముఖ 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' తొలి మ్యాగజైన్ అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. ఈ ఇంటర్వ్యూలో బన్నీ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

ప్రముఖ కథానాయకుడు అల్లు అర్జున్ పుష్పతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ సినిమా హాలీవుడ్ను సైతం ఆకర్షించారు. ఇప్పుడు ఈ స్టార్ హీరో ఖాతాలో ఇప్పుడు మరో ఘనత చేరింది. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాస పేరుతో భారత్లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్ను నిర్వహించారు.




ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపారు. "ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడినే. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. దీనికి సంబంధించిన పూర్తి ఆర్టికల్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్.. అల్లు అర్జున్: ది రూల్' పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఈ ఆర్టికల్ రానుంది. ఈ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. 'పుష్ప 2' విజయంపై ఆసక్తికర వివరాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. ఇక అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప: ది రూల్ ప్రపంచవ్యాప్తంగా సినీప్రియులను ఆకర్షించింది. ఇప్పటివరకు రూ.1,871 కోట్లు వసూలు చేసి సినీ చరిత్రలో రికార్డులు సృష్టించింది.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1901: బొబ్బిలి రాజవంశానికి చెందిన 13వ రాజు రాజా శ్వేతా చలపతి రామకృష్ణ రంగారావు జననం (మ.1978).
- 1925: నేపాలీ రాజకీయనాయకుడు గిరిజాప్రసాద్ కొయిరాలా జననం (మ.2010). (చిత్రంలో)
- 1935: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన నేదురుమల్లి జనార్ధనరెడ్డి జననం (మ.2014).
- 1973: తెలుగు సినిమా సంగీత దర్శకుడు టి.వి.రాజు మరణం (జ.1921).
- 1987: అరుణాచల్ ప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలు ఏర్పడ్డాయి.
- 1989: తెలుగు సినిమా నటి శరణ్య మోహన్ జననం.
- 2010: తెలుగు సినిమా హాస్యనటుడు బి.పద్మనాభం మరణం (జ.1931).


రాజా శ్వేతా చలపతి రామకృష్ణ రంగారావు


గిరిజాప్రసాద్ కొయిరాలా


నేదురుమల్లి జనార్ధనరెడ్డి


టి.వి.రాజు


అరుణాచల్ ప్రదేశ్, మిజోరాం


శరణ్య మోహన్


బి.పద్మనాభం

## రిపబ్లిక్ స్పోర్ట్స్

# తుదిజట్టులో జడేజాకు స్థానం కష్టమే..!

ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్ తుది జట్టులో ఆల్రౌండర్ రవీంద్ర జడేజాకు స్థానం లభించడం కష్టమే. జట్టు కూర్పులో భాగంగా అతడు బెంచ్కే పరిమితమయ్యే అవకాశం ఉంది.

బంగ్లాదేశ్తో నేడు జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ యూఏఈలో తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో సీనియర్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజాకు తుదిజట్టులో స్థానం కష్టమనే బలమైన సంకేతాలు వెలువడ్డాయి. నెట్స్ సెషనన్ను గంభీర్ స్వయంగా పర్యవేక్షించాడు. ఈ సందర్భంగా జడ్డూతో సుదీర్ఘంగా మంతనాలు జరిపి చివర్లో అతడిని ఓసారి హగ్ చేసుకొన్నాడు.



ఈ ఆసక్తికర పరిణామంపై అఫిషియల్ బ్రాడ్కాస్టర్ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ను సంప్రదించింది. బంగ్లాదేశ్తో తలపడే తుదిజట్టులో జడ్డూ ఆడటం లేదా..? అని ప్రశ్నించింది. దీనికి అతడు స్పందిస్తూ ఈ మ్యాచ్లో భారత్ ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగాలన్నది వ్యూహమని పేర్కొన్నాడు. ఈ క్రమంలో జడేజాకు స్థానం కష్టం కావచ్చని అభిప్రాయపడ్డాడు. జట్టులో ఆడే ఇద్దరు స్పిన్నర్లలో అక్షర్, కుల్దీప్ స్థానాలు దాదాపు ఖాయమన్నాడు.మరోవైపు ఈ మ్యాచ్కు సీమర్ షమీ, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ ఫిట్గా ఉన్నారని కెప్టెన్ రోహిత్ శర్మ ధ్రువీకరించారు. "అతడి (షమీ) బౌలింగ్ ఫిట్నెస్ బాగుంది. కొన్ని మ్యాచులు కూడా ఆడాడు. ఏదైనాకానీ, ఇప్పటివరకు పర్ఫెక్ట్గానే ఉన్నాడు. అతడు కొన్నేళ్లుగా భారత బౌలింగ్ దళంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ టోర్నీలో అతడి రిథమ్ను కూడా అందుకొంటాడని ఆశిస్తున్నాను. కుల్దీప్ హెర్నియా ఆపరేషన్ తర్వాత తిరిగి జట్టులోకి వచ్చాడు. ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్నాడు. ఇక ఇద్దరూ ఆడితే మాకు చాలా మంచిది" అని రోహిత్ పేర్కొన్నాడు. వెన్నెముక గాయంతో బుమ్రా జట్టుకు దూరం కావడంతో సీనియర్ బౌలర్ షమీ పాత్ర అత్యంత కీలకంగా మారింది. ఐసీసీ టోర్నీల్లో అద్భుతంగా రాణించిన రికార్డు అతడికి ఉంది. ఈ టోర్నీలో కూడా దానిని కొనసాగిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఇంటి చిట్కాలు

# ఎండలు పెరగడంతో మైగ్రేన్ తలనొప్పి మొదలైందా, బాధపడకుండా కొన్ని పదార్థాల వాసనని చూడండి సమస్య మీ దరికి రాదు

మైగ్రేన్.. తలకి ఒకవైపుకి వచ్చే ఈ నొప్పితో చాలా మంది ఇబ్బంది పడతారు. దీనినే పార్శ్వపు అని కూడా అంటారు. దీనిని తగ్గించేందుకు కొన్ని ఇంటి చిట్కాల గురించి తెలుసుకోండి.

తలనొప్పి వచ్చిందంటే ఓ చోట మనసు కుదుటగా ఉండదు. ఇక మైగ్రేన్ తలనొప్పి అంటే బాబోయ్ చాలా కష్టం. ఇది ఎండకాలం వస్తోంది కాబట్టి మరింత పెరిగే అవకాశం ఉంది. దీనికి కారణాలు చాలానే ఉంటాయి. అందులో ముఖ్యంగా నిద్రలేకపోవడం, టైమ్కి తినకపోవడం, ఎక్కువగా కెఫిన్ తీసుకోవడం, వర్కౌట్ చేయకపోవడం, ఒత్తిడి, పీరియడ్స్ ఇలా చాలానే కారణాలు ఉంటాయి. వీటన్నింటిని సరిచేసినప్పటికీ నొప్పి ఇంకా ఉందంటే కొన్ని ఇంటి చిట్కాలు పాటించొచ్చు. వీటి వల్ల కూడా చాలా వరకూ తలనొప్పి తగ్గుతుంది. పైగా ఇవన్నీ కూడా ఇంట్లో మనకి రెగ్యులర్గా దొరికే ఆహార పదార్థాలే. అవేంటో ఇప్పుడు చూద్దాం.



### లావెండర్ ఆయిల్



లావెండర్ ఆయిల్తో ఎన్నో లాభాలు ఉంటాయి. వాసన చూడడం వల్ల కూడా మైగ్రేన్ పెయిన్ తగ్గిస్తుంది. దీనిని డైరెక్ట్గా వాసన చూడొచ్చు. లేదా ఏదైనా క్యారియర్ ఆయిల్లో కలిపి తల వెనుక భాగంలో రాయొచ్చు. కొన్ని అధ్యయనాల ప్రకారం మనం 3 నెలల పాటు లావెండర్ థెరపీని ట్రై చేయడం వల్ల మైగ్రేన్ అలాక్ తగ్గిందని చెబుతున్నారు.

### పెప్పర్మెంట్ ఆయిల్



పెప్పర్మెంట్ ఆయిల్లో కొన్ని గుణాలు మైగ్రేన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది పెప్పర్మెంట్ ఆకుల వాసన చూసినా సమస్య తగ్గినట్లుగా అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వాసన చూడడం వల్ల చాలా వరకూ రిలాక్స్గా ఫీల్ అవుతున్నారని దీనికోసం రెగ్యులర్గా పెప్ప-ర్మెంట్ వాసన చూడడం మంచిదని చెబుతున్నారు.

### అల్లం



మైగ్రేన్ సహా వికారం, వాంతుల వంటి సమస్యల్ని తగ్గించడంలో అల్లం బాగా పనిచేస్తుంది. అల్లాన్ని మనం చిన్న ముక్కలుగా కట్ చేసి నోటిలో వేసుకుని రసం పీల్చడం లేదా దీనిని మనం టీలా చేసుకుని తాగడం వల్ల సమస్య తగ్గుతుందని చెబుతున్నారు.

### మిరియాలు



మిరియాలు వంటకి రుచిని అందించడమే కాదు. తలనొప్పిని కూడా ఆటోమేటిగ్గా తగ్గిస్తాయి. దీనికోసం మనం మిరియాలని ఎలా అయినా తీసుకోవచ్చు. వంటల్లో వాడడం, రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడండం వంటివి చేయడం వల్ల సమస్య చాలా వరకూ తగ్గుతుంది. నల్ల మిరియాల్లో ఎక్కువగా యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నేచురల్ పెయిన్ కిల్లర్స్లా పనిచేస్తాయి. ఈ మిరియాల్లోని విటమిన్స్, మినరల్స్ తలనొప్పి చాలా వరకూ తగ్గుతాయి.

### మసాజ్



మనం మైగ్రేన్ ఉన్నప్పుడు రెగ్యులర్గా తలని మసాజ్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. మైగ్రేన్ రిలీఫ్ కోసం ఏదైనా ఓ నూనెని తీసుకుని తలకి తెలవెనుక భాగంలో నిదానంగా మసాజ్ చేయండి. రెగ్యులర్గా ఇలా చేస్తే తలనొప్పి ఆటోమేటిగ్గా తగ్గుతుంది.

